



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం


శనివారం 13, డిసెంబర్, 2025





## రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

# విజయవంతంగా నిర్వహించాలి




- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. మొదటి విడత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడతలో ఎటువంటి లోపాలకు తావులేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

2లో

# కేసిఆర్ పరిపాలన స్వర్ణ యుగం

- పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు
- పాల్వంచలో విస్తృత ప్రచారం



2లో

## రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు

# సర్వం సిద్ధం



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 6 మండలాల పరిధిలోని 160 జీపీలు, 1379 వార్డులలో ఈనెల 14న రెండవ విడత ఎన్నికల పోలింగ్
- 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులలో ఏకగ్రీవం

4లో



- సేఫ్ నిధులతో సింగరేణి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- పేదలు, కార్మిక కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తాం
- ప్రజల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- చుంచుపల్లి మండలంలో విస్తృత ప్రచారం

## మాజీ కార్మిక కుటుంబాలకు

# అండగా ఉంటాం

చుంచుపల్లి,సూర్య (మేజర్న్యూస్)- సింగరేణి కార్మిక వాడలు, ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న మాజీ కార్మికులకు ఉంటామని, సంస్థ క్వార్టర్లలో, సింగరేణి స్థలాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న మాజీ కార్మిక కుటుంబాలకు, కాంట్రాక్టు కార్మికులకు, సంస్థపై పరోక్షంగా ఆధారపడ్డ పేద కుటుంబాల ఇండ్లు, ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు.



2లో

## జాతీయ పురస్కారం అందుకుంటున్న పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య



11లో

- స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు
- పురస్కారాలు అందుకున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య
- సర్వత్రా అభినందనల వెల్లువ

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు, ఇతర ఎన్నికల సామగ్రిని నిర్ణీత ప్రకారం పోలింగ్ కేంద్రాలకు సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, ఏదైనా ఆలస్యం చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాటు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన తరువాతే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లో చోటు ఇవ్వకూడదని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించే విధంగా అమర్చాలని సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను తరలించేందుకు అవసరమైన వాహనాలు ముందుగానే సిద్ధంగా ఉంచి, ర్ణీత రూట్‌మ్యాప్ ప్రకారం తరలించాలన్నారు.కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న జగన్నాథపురం, నరసాపురం, పెద్దిరెడ్డిగూడెం, వినాయకపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట తదితర ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి ప్రక్రియను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరుగనున్నందున, ఓటర్లలో అవగాహన పెంచేందుకు పంచాయతీ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా వంటి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ రెండవ విడత ఎన్నికలు పూర్తి శాంతి భద్రతల మధ్య జరగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. పోలీసులు, ఎన్నికల సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ ముగిశాక కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కేసిఆర్ పరిపాలన స్వర్ణ యుగం





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని జగన్నాధపురం రంగాపురం పంచాయతీలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేశానని, తాను చేసిన పనులే బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందని, 10 సంవత్సరాల కేసిఆర్ పరిపాలన స్వర్ణ యుగం అని అన్నారు.మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు ఇచ్చినటువంటి వాగ్దానాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పంచాయితీలు సస్యశ్యామలంగా ఉన్నాయని, ప్రతి పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించినటువంటి వ్యక్తి కెసిఆర్ మాత్రమే అన్నారు. అక్కడ కేసీఆర్.. ఇక్కడ తాను కలిసి కొత్తగూడెం నియోజకవర్గంలో వేలకోట్లతో అభివృద్ధి చేశామన్నారు. పాండురంగాపురం బ్రిడ్జి, దంతల బొరి బ్రిడ్జి, యానం బైలు వద్ద బ్రిడ్జి, ప్యాద్చారు వద్ద బ్రిడ్జి, పెనుబల్లి వద్ద బ్రిడ్జి, సుజాతనగర్ వద్ద బ్రిడ్జి తన హయాంలోనే కట్టించానన్నారు. జగన్నాధపురం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధర్మ సోత్రం రమేష్ ను, రంగాపురం శ్రీను భార్యను గెలిపించాలని వనమా కోరారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేందర్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిలారి నాగేశ్వరరావు,పాల్వంచ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, రమణమూర్తి నాయుడు, కంపెల్లి కనకేష్ ,ఆర్ వి రమణ ,తెలంగాణ సురేష్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల , బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధు తపస్వి, దాసరి నాగేశ్వరరావు ,వాసుమల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్మిక కుటుంబాలకు అండగా ఉంటాం





మొదటి పేజీ తరువాయి

పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కార్మికప్రాంతాలు, ప్రభావిత ప్రాంతాలైన గౌతంపూర్, రుద్రంపూర్, ఫోర్ ఇంక్లైన్, ప్రశాంతి నగర్, రామాంజనేయ కాలనీ, బాబు క్యాంపు, ఎన్ కె నగర్, నందా తండా, చుంచుపల్లి పంచాయతీల పరిధిలో కూనంనేని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ, గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ మాజీ కార్మికులు, పేదలు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నివసిస్తున్న పాత క్వార్టర్లు, సింగరేణి స్థలాల నుంచి వెళ్లగొట్టె సింగరేణి చర్యలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛగా నివసించే వెసులుబాటు కల్పించామన్నారు. సింగరేణి సేఫ్ నిధులతో ప్రభావిత గ్రామాల అభివృద్ధి, కార్మిక వాడల్లో మౌలికవసతుల కల్పనకు కృషి జరిగిందన్నారు. కార్మికులు, పేదాలు, మాజీ కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. అనునిత్యం ప్రజల వెన్నంటి ఉంది వారి కష్టాలు, సమస్యలపై స్పందించి తీర్చేది కమ్యూనిస్టు పార్టీ ప్రజాప్రతినిధులేనని 14న జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు మూటలతొ వచ్చే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ ప్రచార కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జునరావు, పొలమూరి శ్రీనివాస్, యాంఁద్ర మహేష్, పొలమూరి శ్రీనివాస్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట మండల ఆర్ఎంపి డాక్టర్ల నూతన కమిటీ ఎన్నిక





## అధ్యక్షులుగా సత్యవరపు జగదీష్, మండల సెక్రటరీగా ఎస్కే వలి

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి అనుభవ వైద్యుల అసోసియేషన్ అనుబంధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని లహరి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సత్యవరపు జగదీష్, సెక్రటరీగా ఎస్కే వలి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ట్రెజరర్ గా సిహెచ్ మోహన్ కృష్ణ, జాయింట్ సెక్రటరీగా వై ప్రేమ్ సాగర్, వైస్ ప్రెసిడెంట్ గా ఏ మోహన్ రావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టి కృష్ణ, ఎస్ చంద్రశేఖర్, ఎస్ కే జానీ, ఐ భగవాన్, ఎస్ కే రఫీ, వెంకటేశ్వరరావు, ఆర్ వి సత్యనారాయణ, తాతారావు, కె రాము, గోవిందరాజులు, యాకయ్య, మురళీకృష్ణ, గోదా సత్యనారాయణ, కే బోస్, జె బాబురావు, లక్ష్మణ్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ వెంకటేష్, రానా పుట్టినరోజు వేడుకగా సేవాకార్యక్రమం






**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలో ప్రముఖ సినీ కథానాయకులు విక్టరీ వెంకటేష్, రానా దగ్గుబాటి పుట్టినరోజు వేడుకలు అభిమాన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వడ్డెర బజార్ ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అభిమానుల దీక్షను ప్రశంసించారు.ఈ సందర్భంగా అభిమానులు గుజ్జుల ఆనంద్ మాట్లాడుతూ“ తారల పుట్టినరోజు మన సమాజానికి ఉపయోగపడేలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా ఆశీర్వదించండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసి గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడుతానని ఒక్కసారి అవకాశ మిచ్చి ఆశీర్వదించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ బలపరిచిన ముత్తాపురం సర్పంచ్ అభ్యర్థి కల్తీ రాధా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల నాయకులు, ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పరిపాలకులు....























**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి చింతకాని మండలంలో 26 గ్రామపంచాయతీలకు గాను రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.కాగా 24 గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికకు అభ్యర్థులు పోటీపడ్డారు. తమ అదృష్టాలను పరీక్షించుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు తమ బలాబలాలను ప్రదర్శించి శక్తి వంచన లేకుండా విజయం కోసం కృషి చేశారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ లుగా గెలిచిన అభ్యర్థులు చింతకాని కిలారు మనోహర్ బాబు. చిన్నమండవ పర్స రామచంద్రరావు బొప్పారం రహమతుల్లా బసవపురం ఆవుల నరసింహారావు అనంతసాగర్ జడ ప్రమీల కోడుమూరు భయ్యా నాగరాణి కోమట్ల గూడెం పరిశుద్ధ రావు లచ్చగూడెం కొప్పుల రజిని మత్కేపల్లి కంచం ద్రౌపతి నాగిలిగొండ ఏపూరి పద్మ నాగులవంచ







నారగాని రాంబాయి నరసింహపురం ఉపేందర్ వందనం ఆవుల నాగేశ్వరరావు రైల్వే కాలనీ నాగేంద్ర రాఘవపురం కంపల్లి మంగమ్మ ప్రొద్దుటూరు మొగిలి కృష్ణ పాతర్లపాడు ఓటేబోయిన లక్ష్మి పందిలపల్లి వత్సవాయి పద్మ నేరడ దూసరి నేతాజీ గాంధీ నగర్ ఓర్సు వీరభద్రం జగన్నాధపురం తాళ్లూరి స్వప్న రామకృష్ణాపురం గాదె నాగలక్ష్మి రేపల్లెవాడ అంబికా మడుపల్లి సీతంపేట ఆళ్ళ మణెమ్మ తిమ్మినేనిపాలెం కొమ్ము ప్రభు తిర్లాపురం వీరబాబు సర్పంచ్ లుగా విజయాన్ని సాధించారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

**-ఎంపి రఘురాం రెడ్డి**

**-మారుమూల గిరిజన గ్రామాల్లో ఎంపి విస్తృత ఎన్నికల ప్రచారం**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**

మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.పాల్వంచ మండలం పరిధి లోని మారుమూల గిరిజన గ్రామాలైన చంద్రాలగూడెం, రేగులగూడెం, బంజర, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, ఉల్వనూరు, మందెరకలపాడు, మొండికట్ట(సత్యనారాయణ పురం), కారేగట్టు, ప్రభాతనగర్(రెడ్డిగూడెం), పాత సూరారం, కొత్త సూరారం,తొగ్గూడెం గ్రామాల్లో ఎం.పి విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం గావించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు.పేద బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఎన్నికలప్రచారం కోసం పర్యటించిన ఎం.పి రఘురాం రెడ్డి కి ఆయా ప్రాంతాల గిరిజనులు,మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.మహిళలు నుదుట కుంకుమ దిద్ది,మంగళహారతులు పట్టారు.ఈ కార్యక్రమాల్లో మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు,మాజీ జెడ్ పి చైర్మన్ బరిపటి వాసుదేవరావు,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జాలె జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు,వై వెంకటేశ్వరరావు,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్,బాలినేని నాగేశ్వరరావు,ఉండేటి శాంతివర్ధన్,డిష్ నాగేశ్వరరావు,సందు ప్రభాకర్,సాంబయ్య, ఎలుక నాగేశ్వరరావు,పిట్టల రామారావు,సమ్మెట అప్పారావు,ఎస్కే చాంద్ పాషా,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసిఆర్

**-బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి**

**-మాజీ మంత్రి వనమా**




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని చుంచుపల్లి తండా, ధన్బాద్ లలో సర్పంచ్ ఎలక్షన్ల ముగింపు ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి వనమా పాల్గొని చుంచుపల్లి తండా సర్పంచ్ అభ్యర్థి రాజా, వార్డు నెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు చుంచుపల్లి తండాలో ధన్బాద్ లో పాదయాత్ర నిర్వహించి కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ధన్బాద్ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గుగులోతు జ్యోతిని మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించి పంచాయతీలలో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ వివాదాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలి...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-సమస్యల పరిష్కారం లో అధికారులు వేగం, ఖచ్చితత్వం పాటించాలి
-ప్రభుత్వ యంత్రాంగం పై విశ్వాసం పెంచే విధంగా పని చేయండి
-ఐపిఎస్ ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతిభద్రతలు, భూ భారతి చట్టం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భూ వివాదాలు, భూ చట్టాల పట్ల పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా, ఐ.పి.ఎస్. ట్రైనీ అభ్యర్థులకు భూ వివాదాలు, శాంతి భద్రతల నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ప్రజా సేవలు, భూ సమస్యల పరిష్కార విధానాలు, కోర్టు వ్యవహారాలు, పోలీసు శాఖతో సమన్వయం, భూభారతి రెవెన్యూ చట్టాల అమలు వంటి కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు.అవగాహన కార్యక్రమం అనంతరం "ప్రశ్నలు -సమాధానాలు" సెషన్ నిర్వహించగా, శిక్షణ పొందుతున్న ఐపీఎస్ అధికారులు పాలనా పారదర్శకత, బాధ్యత, క్షేత్రస్థాయి సవాళ్లు, భూసంబంధిత పరిపాలనా మార్పులు, కోర్టు కేసులు తగ్గింపు వంటి అంశాలపై ప్రశ్నలు అడగగా, కలెక్టర్ వాటికి సమాధానాలు ఇస్తూ సమస్యలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాడర్ లో పని చేయడానికి ఎంపికైన ఐపీఎస్ అధికారులకు కలెక్టర్ ముందుగా అభినందనలు తెలిపారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస పరిజ్ఞానం, అవగాహన పోలీసు అధికారులకు ఉండటం వల్ల శాంతిభద్రతల నిర్వహణలో చాలా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం నేరాలు భూ వివాదాలకు సంబంధించి జరుగుతాయని, అర్బన్ ప్రాంతాలలో కూడా భూ వివాదాలతో నేరాలు పెరగడం పరిపాటి అవుతుందని అన్నారు. భూ వ్యవహారాలకు సంబంధించి కనీస అవగాహన పోలీసు అధికారులకు ఉంటే మరింత మెరుగ్గా శాంతిభద్రతలను పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.చారిత్రకంగా తెలంగాణ ప్రాంతంలో అనేక పోరాటాలు భూమికి సంబంధించి జరిగాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూముల విలువలు చాలా పెరిగాయని, దీని వల్ల చాలా వివాదాలు ఏర్పడుతున్నాయని అన్నారు. భూ వివాదాలకు సంబంధించిన కేసులను పోలీసులు ఎవరితో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుంది, ప్రస్తుతం అమలు అవుతున్న భూ భారతి చట్టం వంటి అంశాలను పోలీసు అధికారులు తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.



ప్రతి జిల్లాకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రత్యేకంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ ఉంటుందని, ప్రతి స్థాయి లో పోలీస్ అధికారులు, రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయని అన్నారు. ఈ వీడియో సమావేశంలో పలు రాష్ట్రాల క్యాడర్ ట్రైనీ పోలీస్ అభ్యర్థులు సోహల్, మనీషా మెహ్రా, రాహుల్, అయేషా ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక....

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-వరదలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.వరదలు వచ్చినప్పుడు, పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం పైనున్న ప్రాంతాలు, దిగువ ప్రాంతాలతో సమన్వయం చేసుకుంటూ ఉండాలని అన్నారు. విపత్తుల సమయంలో వెంటనే ఎన్.డి.ఆర్.ఎఫ్., ఆర్మీ, ఎస్.డి.ఆర్.ఎఫ్. వంటి ఏజెన్సీలకు సమాచారం వెళ్లేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు నకుల్ రెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-6 మండలాల పరిధిలోని 160 జీపీలు, 1379 వార్డులలో ఈనెల 14న రెండవ విడత ఎన్నికల పోలింగ్
-23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులలో ఏకగ్రీవం




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రెండవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కామేపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం మండలాల పరిధిలో ఉన్న 183 గ్రామ పంచాయతీలు, 1686 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసి నామినేషన్లు స్వీకరించామని అన్నారు.ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదని, 23 గ్రామ పంచాయతీలు, 306 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 160 గ్రామ పంచాయతీలకు మొత్తం 451 మంది, 1379 వార్డులకు మొత్తం 3352 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ నెల 14న ఆదివారం రెండో విడత ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 2023 బ్యాలెట్ బాక్సులు, 1831 పోలింగ్ అధికారులు, 2346 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.రెండవ విడతలో 28 లొకేషన్స్ లో 304 క్రిటికల్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పటిష్ట బందోబస్తు చేపట్టామన్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 51 వేల 327 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నట్లు, ఇందులో లక్షా 21 వేల 164 మంది పురుష, లక్షా 30 వేల 156 మంది మహిళా, 7 గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

-ఖమ్మం డీపీఓ ఆశాలత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
జిల్లా లో రెండో విడత లో జరిగే స్థానిక ఎన్నికల కు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లు ను పకడ్బందీగా నిర్వహించాలని ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆదేశించారు. మండలం లోని కొత్తకొత్తూరులో మెటిరియల్ పంపిణీ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..జిల్లాలో రెండో విడత జరిగే గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం కాగా...29 గ్రామ పంచాయతీలలో ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.సర్పంచ్ అభ్యర్థులు 72 మంది. 300 వార్డుల కు గాను.24 వార్డులు ఏకగ్రీవం కాగా...276 వారులకు 528 మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు.మండలం ను నాలుగు జోన్లు గా విభజించినట్లు తెలిపారు. ఆరుట్లగా ఏర్పాటు చేశారని తెలిపారు. 600 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు



తెలిపారు.కొత్త కొత్తూరు ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో 10 కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంకు 27 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య.మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులను అభినందించిన మంత్రి తుమ్మల

## -సి ఎం.రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే సర్పంచ్ ఎన్నికల ఫలితాలు













**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తుమ్మల క్యాంపు కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన రఘునాథపాలెం మండలం గ్రామ పంచాయతీ సర్పంచుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువా కప్పి అభినందన పత్రం అందజేసి ఆ గ్రామాలకు నియ మించబడిన ఇన్చార్జిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమే పంచాయితీ ఎన్నికల ఫలితాలు అని,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ లకు శుభాకాంక్షలుకాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా నిలబడి పార్టీని గెలిపించారనీ హామీలు అమలు చేసే బాధ్యత నాది అని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే క్రియాశీల పాత్ర రాజకీయాల్లో ఓపిక



సహనం ఉండాలని,ఓటు వేయమని అడగలేదనీ ప్రజా పాలన చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారన్నారు. గ్రామాల్లో వివాదాలు లేకుండా ప్రజలందరూ మెచ్చేలా సర్పంచ్ లు పనిచేయాలనీ సర్పంచ్



అభ్యర్థుల గెలుపులో నిలిచిన పార్టీ ఇన్ ఛార్జ్ లకు మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు

# ఊరేగింపులకు అనుమతి లేదు

## :- ఎస్సై పుష్పాలరామారావు



**వైరాసూర్యాఆర్సీ :**

మోడల్ కోడ్ నేపథ్యంలో ఎటువంటి ఊరేగింపులకు అనుమతి లేదు వైరా ఎస్సై పుష్పాల రామారావు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు వైరా మండలంలో ప్రశాంతంగా జరగటానికి సహకరించిన ప్రజలకు మరియు రాజకీయ పక్షాలకు మేరా పట్నెస్ పుష్పాలన కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించి ఈనెల 17వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత గెలుపొందిన అభ్యర్థిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గెలుపొందిన అభ్యర్థులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ఈ సందర్భంగా వైరా మండలంలోని 16 మంది %ణజీ% యజమానులను గతంలోనే వినాయక నిమజ్జనాల సందర్భంగా ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు నిబంధన ఆవలి ఉల్లంఘించకుండా లక్ష రూపాయల పూచికతతో బైండోవర్ స్థానిక తహసిల్దార్ ఎదుట చేపించామని అట్టి బైండోవర్ ఫిబ్రవరి నెల వరకు అమలులో ఉంటుంది కాబట్టి నిబంధనలు పాటి పాటించాలని ఈ సందర్భంగా డీజే యజమానులను ఈరోజు పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి తెలియజేశామని సమీప మండలాల నుంచి ఎవరైనా డీజిల్ తీసుకుని వస్తే అట్టి వాహనాలు జప్తు చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు అందరూ కూడా ఎన్నికల కోడ్ పూర్తయ్యేంతవరకు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.



# మీ పవిత్రమైన ఓటు...బ్యాటు గుర్తుకు వేయండి

## - గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత ను గెలిపించండి

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తంబూరి దయాకర్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మీ పవిత్రమైన ఓటు నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత కు వేసి గెలిపించండి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తంబూరి దయాకర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మేజర్ గ్రామ పంచాయతీ అభ్యర్థి శ్రీలతను.. .తన ప్యానల్ వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద వర్గాలకు మేలు జరుగు తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. నేలకొండపల్లి గ్రామ ప్రజలు ఆలోచించి బ్యాటు గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని... ప్రతి వార్డు కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## -మౌలిక సదుపాయల కల్పనకు కృషి

## -బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాదావత్ శ్రీకాంత్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**

పంచాయతీ ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బాదావత్ శ్రీకాంత్ అన్నారు. చివరి రోజు ఎన్నికల్లో భాగంగా శు క్రవారం పంచాయతీ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ మాజీ ఎంపిపి బాదావత్ శాంతి పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రతి కుటుంబానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, పంచాయతీలోని రోడ్లు, డ్రైనేజలు, వీధిలైట్లు, తాగునీటి, పారిశుధ్య సమస్య లేకుండా చూస్తామన్నారు. ఈనెల 14న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాదావత్ శాంతి, బీఆర్ఎస్ నాయకులు బొమ్మిడి శ్రీకాంత్, బొమ్మిడి రమాకాంత్, పోతురాజు, గంగా ధర్, రాజేష్, నవీన్, శైలాకర్, బింధు, పద్మా, సుజాత, శ్వేత, ఐలమ్మ, వీరు, అనిత, లక్ష్మీ తదిత రులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలంలో సర్పంచులుగా విజయం సాధించిన అభ్యర్థులు..



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి,ఎరుపాలెం మండలంలో 31 గ్రామ పంచాయతీలకు గాను ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. కాగా 25 గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికకు అభ్యర్థులు పోటీపడ్డారు. తమ అదృష్టాలను పరీక్షించుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు తమ బలాబలాలను ప్రదర్శించి శక్తి వంచన లేకుండా విజయం కోసం కృషి చేశారు.గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా గెలిచిన అభ్యర్థులు.ఎర్రుపాలెం గ్రామపంచాయతీ సర్పంచుగా బనిగండ్ల పాడు బలుస్సపాటి. జయరాజు,ఎర్రుపాలెం నంద్రు అశ్విని కాంగ్రెస్ రెబల్,తెల్లపాలెం తిప్పాబత్తిన రోజా కుమారి కాంగ్రెస్,బంజర వేమిరెడ్డి అన్నపూర్ణ కాంగ్రెస్, వెంకటాపురం బొగ్గుల గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్, రాజుపాలెం గురజాల మరియమ్మ టిఆర్ఎస్,టిడిపి కూటమి, నరసింహాపురం శీలం రామకోట రెడ్డి టిఆర్ఎస్, సిపిఎం కూటమి, బుచ్చిరెడ్డి పాలెం కూటమిగూడూరు లాలయ్య టిఆర్ఎస్,రాజుల దేవరపాడు పాశం అనూష కాంగ్రెస్,మామునూరు షేక్ పెద్దబాబు సాహెబ్ కాంగ్రెస్, లక్ష్మీపురం తల్లపరెడ్డి.నాగిరెడ్డి కాంగ్రెస్, అయ్యవారిగూడెం కాలసాని నాగరాజు కాంగ్రెస్,భీమవరం వంగల.నాగేశ్వరరావు కాంగ్రెస్, విద్యానగర్ కోట. వజ్రమ్మ కాంగ్రెస్,గుంటుపల్లి గోపవరం వేల్పుల బెంజిమెన్ బిఆర్ఎస్,ఇనగాలి గొల్లమందల.అనసూర్య కాంగ్రెస్,మొలుగుమాడు గంటా తిరపతమ్మ కాంగ్రెస్,సఖినవీడు చింతిరాల.ఇమేలమ్మ ,తక్కెళ్ళపాడు ముక్కర రామకృష్ణా రెడ్డి కాంగ్రెస్,మీనవోలు కోట కన్నమ్మ కాంగ్రెస్, పెగళ్లపాడు కాంగ్రెస్కాకర్లపూడి.అనిల్ కాంగ్రెస్,రేమిడిచర్ల కాపు వరప్రసాద్(స్టాలిన్) కాంగ్రెస్ రెబల్, రామాపురం కొల్లు లక్ష్మి బిఆర్ఎస్,కొత్తపాలెం జానకి సాంబశివరావు కాంగ్రెస్,గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా విజయాన్ని సాధించారు.ఏకగ్రీవమైన పంచాయితీలు జమలాపురం తుళ్లూరు నిర్మల కుమారి ఇండిపెండెంట్, చొప్పకట్లపాలెం బొగ్గుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్,గట్ల బండ్ల రాణి కాంగ్రెస్,రామన్నపాలెం వేమిరెడ్డి పరమేశ్వరి కాంగ్రెస్,కాచవరం షేక్ ఫాతిమాబి కాంగ్రెస్,కంద్రిక భూక్య రాము కాంగ్రెస్ ఏకగ్రీవమయ్యారు.





# రఘునాథపాలెం మండలం BRS సర్పంచ్,ఉపసర్పంచ్ లకు సన్మానం..











**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మొదటి విడత జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి క్యాంప్ కార్యాలయం నందు జరిగింది.మండల అధ్యక్షులు వీరు నాయక్ మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ %=జీజ% కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ ఖమర్, నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసిన వెనకాడకుండా వ్యతిరేకంగా ఎన్నికల్లో పోరాడి ఎన్నికైన 11 మంది సర్పంచ్ మరియు ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు కోటపాడు కొంటెముక్కల వెంకటేశ్వర్లు,మంచుకొండ తేజవత్ శంకర్,వేపకుంట్ల పొట్లపల్లి రమాదేవి,శివాయిగూడెం బానోతు సునీత,జీకే బంజర మాలోతు జ్యోతి,రాంఖ్యతండా గుగులోతు మూర్తి,బద్యతండా నునావత్ పెంట్యా,లచ్చిరాం తండా మాలోతు సుశీల,%చీఎ% బంజర జర్పుల సౌందర్య,మూలగూడెం జర్పుల రవీందర్,కేవీ బంజర భూక్యా సరిత లకు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్,నాయకులు మందడపు నరసింహారావు,పొట్లపల్లి రాజా, తాత వెంకటేశ్వర్లు,లక్షణ్ నాయక్,ముతయ్య,వెంకట్,రామకృష్ణ,దేవా,తారచంద్,శ్రీను,రాంబాబు, సునీల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 15 కుటుంబాలు చేరిక



**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) -** కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలు పార్టీలకు సంబందించిన 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్కె ఖదీర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్, దారా అశోక్, కాంగ్రెస్ పార్టీ గుండాల సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ బికోజి ( అజయ్)వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, అబ్దుల్ నబీ, ఖాసీం, వంకుడోతూ రమేష్,వాజీద్, ఇస్రార్, నూనావత్ రవి, బొంగు చంద్రశేఖర్, పల్లపు రాజేష్, మండలోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 17న ఎన్నికల డ్యూటీ పడిన ప్రభుత్వ ఉద్యోగులు 15న పోస్టల్ బ్యాలెట్ వేసుకోవాలి

### ఇల్లందు ఎంపీడీవో దన్ సింగ్

**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్) -** ఈ నెల 17న స్థానిక ఎన్నికల డ్యూటీ చేసే ఇల్లందు మండల ప్రభుత్వ ఉద్యోగులు 15వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీవో దన్ సింగ్ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కాబట్టి ఎన్నికల్లో డ్యూటీ పడిన ప్రభుత్వ ఉద్యోగులందరూ 15న పోస్టల్ బ్యాలెట్ వేసి వేళాలని సూచించారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** మండల పరిధిలో గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ధన్‌బాద్, గౌతంపూర్,రుద్రంపూర్ ప్రాంతంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీంపాషా ,దొమ్మేటి.రవికాంత్, గురిజాల.కోటి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైకులపై బిఆర్ఎస్ అభ్యర్థి బలరాం భారీ ర్యాలీ

### కత్తెర గుర్తు పై ఓటు వేసి గెలిపించండి

### అభివృద్ధి చేసి చూపిస్తా

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** రెండో విడత సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కావడంతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బలరాం నాయక్ బైక్ లపై నంద తండ గ్రామపంచాయతీ పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నంద తండాలో బైక్ లపై భారీ ర్యాలీ నిర్వహిస్తూ, కత్తెర గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బలరాం నాయక్ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి, జిల్లాలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈనెల 14వ తేదీన జరుగు పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ర్యాలీలో పాల్గొన్నవారు ఉప సర్పంచ్ తులసీరామ్, శ్రీరామ్, మాలోత్ శ్రీనివాస్, శ్రీధర్, బాబూలాల్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్..

### సీనియర్ నాయకుడు భూక్య దళ్ సింగ్ నాయక్ రాజీనామా..



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఒంటెద్దు పోకడ నచ్చకనే కాంగ్రెస్ పార్టీకి జిల్లా సీనియర్ నాయకుడు భూక్య దళ్ సింగ్ నాయక్, ఆయన భార్య చుక్కల బోడు మాజీ సర్పంచ్ గంగా బాయ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో 1987నుండి ప్రారంభమైన తన రాజకీయ జీవితం 2025 డిసెంబర్‌లో ఆ పార్టీతో బంధం తెగిపోవడం తన గుండెలు పగిలే విషయం అన్నారు. టేకులపల్లి మండలానికి చెందిన స్వర్గీయ గోనెల వెంకటనారాయణ, మాజీమంత్రి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి శిష్యుడుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీలో ఎందరో పార్టీలు మారుతూ వచ్చిన, మండలంలో తానొక్కడే పార్టీ మారకుండా ఉండి, తన శక్తి వంచన మేరకు కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోకుండా పని చేసినట్లు తెలిపారు. అటువంటి తమను పార్టీలో ఎన్నో అవమానాలకు, మనో వ్యధకు గురి చేస్తున్నారని దళ్ సింగ్ నాయక్ దంపతులు కన్నీటి పర్వతమయ్యారు. తన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని చెబుతూ తన భుజంపై ఉన్న కాంగ్రెస్ కండవాను తీసి వేశారని భావోద్వేషానికి గురై కంట తడి పెట్టుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ 1999లో ఇల్లందు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందేనన్నారు. ఈ సమావేశంలో మాలోతు రామ, ఇస్లావతు హరి కిషన్, భూక్య బాలాజీ, లావుడియా చందర్, భూక్య కిషన్, లాకావత్తు బావుసింగ్, రాందాస్, జగపతి తదితరులు పాల్గొన్నారు.

# పొత్తు పేరుతో నమ్మించి మోసం చేశారు

### కాంగ్రెస్ పార్టీ చెప్పిందొకటి.. చేసిందొకటి

### భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని ఎండగడతాం

### కాంగ్రెస్ పై..సీపీఐ నేతల ధ్వజం









**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీతో పొత్తు కుదుర్చుకున్న కాంగ్రెస్ పార్టీ తమ పార్టీని నమ్మించి మోసం చేసిందని, అడుగడుగునా అవమానించి నాయకులను దెబ్బతీసిందని సీపీఐ పార్టీ నేతలు ఆరోపించారు. అధికార పార్టీ అహంకార ధోరణితో కన్నతల్లి లాంటి కమ్యూనిస్టు పార్టీని చులకన చేసి మాట్లాడుతూ మీ పార్టీ ఎంత.. మీ లెక్కెంత అంటూ అవమానకర మాటలతో ఇబ్బందులకు గురి చేసారని అయినా కమ్యూనిస్టు పార్టీ ఇచ్చినటువంటి మాట ప్రకారం పొత్తు ధర్మం పాటించిందని, కాంగ్రెస్ పార్టీ దాన్ని విస్మరించి సిపిఐ పార్టీని దెబ్బ తీయాలని చూసిందని కమ్యూనిస్టు పార్టీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తు కుదుర్చుకోవాలని గతంలో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పొత్తులో భాగంగా స్థానిక సంస్థల్లో కూడా కలిసి పని చేయాలని పార్టీ నిర్ణయం మేరకు ఇరు పార్టీలు కూర్చొని చర్చించుకోవడం జరిగిందన్నారు. మణుగూరు మండలంలో 14పంచాయితీలు ఉండగా 7పంచాయతీలు ఇవ్వాలని ముందుగా అడగడం జరిగిందని..దానిలో ఐదు పంచాయతీలలో ఒక పంచాయతీ మాకు ఇవ్వాలని కాంగ్రెస్ వారు అడగారని.. దమ్మక్కపేట పంచాయతీ అక్కడ నాయకులతో మాట్లాడి వారికి కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన నాలుగు పంచాయతీలు సిపిఐకి ఇవ్వాలని అడగగా కేవలం సాంబాయిగూడెం, రామానుజవరం పంచాయతీ రెండే ఇస్తామని మిగిలిన 12 పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని చెప్పడం జరిగిందన్నారు. మిగిలిన పంచాయతీలలో మాకు కొన్ని వార్డులు కావాలని అడగగా ఇస్తామని చెప్పారు. పొత్తులు ఓకే అయ్యి సర్పంచులు వారు పోటీ చేసే దగ్గర మేము వారిలో గెలిచిన సభ్యులకు సిపిఐ ఉపసర్పంచ్ ఇవ్వాలని సిపిఐ సర్పంచ్ దగ్గర కాంగ్రెస్ వారు గెలిస్తే వారికి ఉప సర్పంచ్ ఇచ్చే విధంగా ఇరువురు అంగీకారం కుదిరిందని తెలిపారు. కానీ సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీలో సీపీఐ పార్టీ వార్డు మెంబర్లను గెలిచినప్పటికీ ఒప్పందం ప్రకారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గెలిస్తే ఉప సర్పంచ్ సీపీఐ పార్టీకి ఇవ్వాలి..కానీ మమ్మల్ని మోసం చేసి ఉపసర్పంచ్ కూడా కాంగ్రెస్ పార్టీకే కేటాయించిందని ఆరోపించారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొత్తు ధర్మం పాటించకుండా..మమ్మల్ని అవమాన పరిచారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం సీపీఐ పార్టీ మాట తప్పకుండా మద్దతు తెలిపామని గుర్తు చేశారు. సమితి సింగారంతో పాటు...కూనవరం పంచాయతీలో కూడా ఇదే పరిస్థితి అని అన్నారు. సీపీఐ పార్టీ నాయకులను అడుగడుగునా అవమానించారని.. కించపరిచేలా మాట్లాడుతున్నారని..ఇది చాలా దుర్మార్గమన్నారు. అధికార పార్టీ చేసే కార్యక్రమాల్ని ప్రజలు గమనిస్తున్నారని ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సమితి సింగారం ఇన్చార్జ్ జంగం మోహన్ రావు, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, జిల్లా గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, మండల కార్యదర్శి గడ్డ వెంకటేశ్వర్లు, పట్టణ సహయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, వజ్జా వెంకటేశ్వర్లు, అదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# 11 వ వార్డులో మాదాడి రాజేష్ ఘన విజయం



**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-** స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ 11వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన మాదాడి రాజేష్ ఘన విజయాన్ని సాధించారు. తనను నమ్మి గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పదకొండో వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అయన తెలిపారు.

## సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా : లకావత్ జానకి

**గత పాలకులు మాచినపేట గ్రామాన్ని సమస్యలకు నిలయంగా మార్చారు**

**గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో రాజీపడే ప్రసక్తే లేదు**

**బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు మనవి చేస్తున్న జానకి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**– మండలంలోని మాచిన పేట గ్రామపంచాయతీ గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేదని గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లకావత్ జానకి విమర్శించారు. శుక్రవారం మాచినపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ ఎన్నికల ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వార్డు లకు పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జానకి మాట్లాడుతూ ఏళ్లుగా అధికారంలో ఉన్న పాలకులు మాచినపేట గ్రామం, తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలారన్నారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లే వీధి వరదనీరు నిలిచి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. మాచిన పేట, మర్రికోయ తండాలో వీధి లైట్ల, అంతర్గత రోడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు తనను సర్పంచ్ గా గెలిపించి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని జానకి కోరారు. గ్రామ పంచాయతీని అభివృద్ధి పరచడంలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ సహకారంతో తాను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినని జానకి పేర్కొన్నారు. కాంగ్రెస్, టీడీపీ పార్టీలు బలపరచిన అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్న తనను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను లకావత్ జానకి అభ్యర్థించారు. మాచిన పేట గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. పంచాయతీ పరిధిలో మొత్తం 1420 మంది ఓటర్లు ఉన్నారు. 10 వార్డులకు 20మంది అభ్యర్థులు పోటీ ఉన్నారు.



## ఈనెల 29, 30వ తేదీలలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్**



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)** – ఈ నెల 29, 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని తెలిపారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి మరియు ఏర్పాట్లపై ఈనెల 15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోడివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూ డెమోక్రసీ అభ్యర్థి ఇర్ప రాజేష్‌ను గెలిపించండి



**గుండాల, సూర్య(మేజర్‌న్యూస్)** – సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ బలపరిచిన శెట్టిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఇర్ప రాజేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌనీ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బచ్చల సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నల్లచెలక గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆదివాసి గిరిజన అభివృద్ధి కోసం నాటి నుండి నేటి వరకు ఎన్నికల ఎత్తుగడలను చిత్తుచిత్తుగా చేస్తూ శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికలలో నేటి వరకు గెలుస్తూనే ఉందన్నారు. పేద ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధికై న్యూడెమోక్రసీ అనునిత్యం పోరాడుతుందని ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలకు రంగురంగుల జెండాలను కప్పుకొని వస్తున్న నాయకులను గమనించాలని అన్నారు. నిత్యం ప్రజల మధ్య జీవిస్తున్న ఉద్యమ నాయకులను గెలిపించాలని కోరారు. గ్రామపంచాయతీ ప్రజలు ఉన్నత చదువు చదివిన వ్యక్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. పోరాడే పార్టీ న్యూ డెమోక్రసీ నీడలో వందల ఎకరాల భూములు ప్రజలు సాధించుకున్నారని పాల గండి దారి వేసిన చరిత్ర బాటన్న సారథ్యంలో న్యూ డెమోక్రసీకి పార్టీకి ఉందని, పేద బడుగు బలహీన వర్గాల కోసం పార్టీని గెలిపించాలని, బ్యాలెట్ నెంబర్ వన్‌లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని అదేవిధంగా 8వ వార్డు కుంజా నరసింహారావు గౌను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పనిచేసేవారినే ప్రజలు గెలిపించాలి

**నిత్యం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తా...**

**గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో మేనిఫెస్టో తో సర్పంచ్ బరిలో వసంతరావు**



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల పరిధిలోని పాతూరు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొగ్గెల వసంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరి సుపరిచితులు గ్రామ సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టో తో ప్రజలకు హామీ ఇస్తూ మీ ముందుకు వస్తున్నానని పాతూరు ప్రజలు నిండుగా ఆశీర్వదించమని అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వసంతరావు అన్నారు. తనను గనుక గెలిపిస్తే మేనిఫెస్టో హామీలను నెరవేర్చి పారదర్శకతమైన పాలన అందిస్తానని డబ్బుకు అమ్ముడుపోకుండా ఊరి భవిష్యత్తు కోసం తనను ఆశీర్వదించాలని ఓటరు మహాశయులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని సమస్యలపై దృష్టి పెట్టి గెలిచిన వెంటనే అభివృద్ధి కమిటీ వేస్తానని ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఏర్పాటు చేస్తానని పాతూరు, తీగలంచ గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని గ్రావెల్ రోడ్లను సిసి రోడ్లుగా మారుస్తానని పంచాయతీలో ఉన్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత శిక్షణలకు పంపించి పరిశ్రమల్లో స్థిరపడే విధంగా నా వంతు కృషి చేస్తానని తదితర హామీలతో మీ ముందుకు వస్తున్నానని సర్పంచ్ గా నన్ను దీవించి బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఆశీర్వదించండి.. గ్రామ సేవకుడిగా పనిచేస్తా

**ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..**

**ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తా..**

**సర్పంచ్ అభ్యర్థి పాయం రామనర్సయ్య**




**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– రాఘవపురం పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా గ్రామ ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో తాముకు ఒక్కసారి అవకాశం ఇస్తే నిస్వార్థంగా పంచాయతీ ప్రజలకు సేవలందిస్తానని అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అదే గ్రామానికి చెందిన సుపరిచితులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాయం రామనర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ 1989 నుంచి సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్తావన మొదలుకొని అప్పటినుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుండాల మండలం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పనిచేసి ఆళ్లపల్లి మండలం ఏర్పడ్డాక 2019 నుంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొనసాగానని 2001 చంద్రబాబు తెలుగుదేశం ప్రభుత్వంలో పంచాయతీ రాజు కొత్త చట్టం ముగ్గురు పిల్లల నిబంధన తేగా అందుకు గాను పార్టీలో పోటీ చేయకుండా ప్రత్యక్ష రాజకీయాలకు దూరం అయినా అప్పటినుంచి ఏనాడు కూడా పార్టీలు మారకుండా ఒకే పార్టీలో నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతూ ఎనలేని కృషి చేశామని అన్నారు. 2025లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయడంతో సొంత రాఘవపురం గ్రామ పంచాయతీకి సేవ చేసుకునే అవకాశం రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు మీ ముందుకు వస్తున్నానని రాఘవపురం ప్రజలు ఆశీర్వదించమని అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని గెలుపే దిశగా అడుగులు వేస్తూ గ్రామాలలో ప్రచారం కొనసాగిస్తున్నారు. సర్పంచ్ గా నన్ను దీవించి ఒక అవకాశం కల్పించండి. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఓటర్లకు ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చిన నేనున్నానంటూ ముందుకు వచ్చి వారి సమస్యను తన సమస్యగా భావించి ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని కోరారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు పార్టీ కార్యకర్తలు సహకరించాలి

**ఇల్లందు డిఎస్పి చంద్రబాను**



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– స్థానిక సంస్థల సర్పంచుల ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల నేతలు సహకరించాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను సూచించారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ప్రజలు వివిధ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ ఎన్నికలు జరిగే 48 గంటల ముందు నుంచి పార్టీ కార్యకర్తలు ప్రచారం జరుపవద్దని చెప్పారు. 144 సెక్షన్ అమలులో ఉండగా బెల్ట్ షాపులు మద్యం అమ్మోద్దన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 13, డిసెంబర్, 2025

## ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎన్నిక నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లందు డిఎస్ పి ఎన్.చంద్రభాను, టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్ఐ .ఆలకుంట రాజేందర్ అన్నారు. శుక్రవారం సులానగర్ లో పలు పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జాగ్రత్తలు వహించాలని , ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎలక్షన్ 48 గంటల ముందు ప్రచారం ముగించాలని, బెల్ట్ షాపులు కొనసాగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియామవాళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,పలు పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి ఆకస్మిక తనిఖీ



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పాతూరు జిసిసి తనిఖీ చేసి మర్కోడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఇల్లందు యుడి రెవెన్యూ ఆర్ఐ రాంబాబు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. రైతులకు వరి వడ్లు, తేమశాతంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మర్కోడు జిసిసి సేల్స్మెన్ లక్ష్మయ్య, బుక్ కీపర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మర్కోడు గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొమరం శ్రీలత అన్నారు. ఆమె గెలుపే లక్ష్యంగా జిన్నెలగూడెం, కిచ్చనపల్లి పలు గ్రామాలలో ప్రచారం చేస్తూ కత్తెర, తొమ్మిదవ వార్డు అభ్యర్థి వేమూరి సత్యనారాయణ స్టూలు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు, మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమూరి రాంబాబు, నాయకులు కిషోర్ బాబు, చిట్టిమల్ల బాబు, రవి, హరిబాబు, కంచర్ల రవి,సమ్మయ్య, యూత్ నాయకులు సాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎంపీ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ





పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)– మండలంలో గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం.రఘురాంరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేసినట్టు ఆయన గుర్తుచేశారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కొత్వాల. శ్రీనివాసరావు, కోనేరు చిన్ని, ఊకంటి గోపాలరావు, జాలె జానికిరెడ్డి,పెద్దమ్మతల్లిగుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఎర్రంశెట్టి. ముత్తయ్య, కొండెం. వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల గార్డెన్ పార్టీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.రవీందర్ ఆధ్వర్యంలో మండలపరిధి లోని కుంటాల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గార్డెన్ పార్టీ నిర్వహించారు.ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక తను, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో గార్డెన్ విహారయాత్ర నిర్వహించామని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక, మానసిక ఉల్లాసం కోసం కలిసిమెలిసి ఉండటం,ప్రకృతిని ఆరాధించడం వంటి విషయాలకు అవగాహన కల్పిస్తున్నామని, ఇలాంటి కార్య క్రమాలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది గార్డెన్ పార్టీలో ఆటలు ,పాటలు, నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.సి.ఓ రాంబాబు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.సి.ఓ బ్యూలా రాణికి, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ , ఏటీపీ వెంకన్న, డిప్యూటీ వార్డెన్ రవిలాల్ ధన్యవాదాలు తెలియజేశారు.

## పాల్వంచ మండలంలో హోరెత్తిన పంచాయతీ ఎన్నికల ప్రచారం సమాప్తం









**పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) –** తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవి పల్లి, బసవతారక కాలనీ, కేశవాపురం, జగన్నాధపురం, నాగారం, రంగాపురం, దంతల బోర తదితర గ్రామాల్లో ప్రచారం హోరెత్తి శుక్రవారంతో సమాప్తం అయింది. పంచాయితీ ప్రెసిడెంట్ కు పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు వివిధ గ్రామ వార్డులకు పోటీలో ఉన్న అభ్యర్థులు కూడా ప్రచారాన్ని ఘనంగా నిర్వహించి తమకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 14వ తేదీ జరగనున్న ఎన్నికలకు అభ్యర్థులంతా సన్నద్ధమవుతున్నారు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడంలో సిపిఐ పార్టీ ముందుంది. ఇప్పటికే మండలంలో నాలుగు పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్న సిపిఐ మరిన్ని పంచాయతీలలో విజయానికి తీవ్ర ప్రయత్నం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ కాస్త నిదానంగా పోటీలోకి వచ్చిన ప్రచారాన్ని కూడా జోరుగా పెంచింది. టిఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు వనమా రాఘవేంద్రరావు తదితరులు ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. అభ్యర్థుల భవితవ్యం 14వ తేదీ సాయంత్రానికి తేలనుంది.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు బిజెపి ప్రచారం

### నర్సాపురంలో రాష్ట్ర బిజెపి నాయకులు తాండ్ర వినోద్ రావు రోడ్ షో

### బాదావత్ జయ ను గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థన

### ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని మనవి





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాధావత్ జయ ను భారీ ఆధిక్యంతో గెలిపించాలని బిజెపి రాష్ట్ర నాయకులు,ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఓటర్లను కోరారు. శుక్రవారం బిజెపి, జనసేన, టిడిపి, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరచిన కాంగ్రెస్ అభ్యర్థి బాధావత్ జయ కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలొ మిత్రపక్ష పార్టీలతొ కలసి వినోద్ రావు రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతొ వినోద్ రావు మాట్లాడుతూ విద్యావంతులైన జయ ను సర్పంచ్గా గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.బాదావత్ జయ ఉంగరం గుర్తుపై ఓటర్లు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ ఆధిక్యంతొ గెలిపించాలని మనవి చేసారు.నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు వాటిని ఎలా పరిష్కారించాలో తెలిసిన విద్యావంతులైన నాయకులను ఎన్నుకోవాలని కోరారు. బాదావత్ జయ ను సర్పంచ్ గా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నిధులతో నర్సాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచుకోవచ్చని ప్రజలకు తెలిపారు.ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులను ఎన్నుకోవడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలొ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ హరీష్, మాలోత్ నాగేష్, నిమ్మటూరి రామారావు, నాగ శ్రీను, బాలకిషన్, గోసు రామారావు, నునావత్ వెంకట్ రామ్,రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైలు నడపండి





## రైల్వే డిఆర్.యుసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి

### రైల్వే సమస్యలపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవకు వినతి

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాచలం నుండి పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిరిడికి ప్రత్యేక రైలు నడపాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవకు సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్.యుసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు రఘురాంరెడ్డి కృషితో మంజూరైన రైల్వే స్టేషన్ ముందు నుండి న్యూ గొల్లగూడెం వరకు రోడ్డు వెడల్పు పనులకు క్లియరెన్స్ తక్షణమే ఇవ్వండి. కరోనాలో రద్దు చేసిన బెల్గావి, డోర్నకల్, కాజీపేట రైళ్లను తక్షణం పునరుద్ధరించాలని కోరారు. కొత్తగూడెం టు కొవ్వూరు రైల్వే లైన్ పూర్తి చేసి కొత్తగూడెంలో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలి. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదిన పూర్తి చేపించండి. భద్రాచలం రోడ్డు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సందర్శన పుణ్యక్షేత్రమైన భద్రాచలం పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి.ఆర్.యు.సి.సి నెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డితో పాటుగా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కలిసి స్వాగతం పలికి ఘనంగా సత్కరించి పలు రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి పలు రైల్వే సమస్యలను జిఎం దృష్టికి తీసుకువెళ్లారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు గత మూడేళ్లుగా నత్తనడక నడుస్తున్నాయని తక్షణమే పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు భక్తుల కోరిక మేరకు భద్రాచలం నుండి కలియుగ దైవమైన తిరుపతి పుణ్య క్షేత్రానికి, షిరిడీకి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తామని గతంలో రైల్వే అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కరోనా నేపథ్యంలో రద్దు చేసిన బెల్గావి ఎక్స్ప్రెస్ ను, డోర్నకల్- కాజీపేట ప్యాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్ధరించి ఈప్రాంత ప్రజలకు రావాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా ఇటు కొవ్వూరు రైల్వే లైన్ ను అటు భద్రాచలం నుండి చత్తీస్ ఘడ్ మీదుగా ఒరిస్సాలోని కిరణ్ డోల్ వరకు రైల్వే లైన్లు పూర్తిచేసి కొత్తగూడెం సెంటర్ గా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేసి కొత్తగూడెం ప్రాంత అభివృద్ధికి సహకరించాలన్నారు. డోర్నకల్ నుండి కొత్తగూడెం వరకు జరుగుతున్న డబుల్ రైల్వే లైన్ పనులను తక్షణమే పూర్తి చేపించాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ నుండి న్యూ గొల్లగూడెం వరకు రోడ్డు విస్తరణ కోసం కావలసిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి విజ్ఞప్తి మేరకు ఇండియన్ రైల్వే అధికారులు సమ్మతించడం జరిగిందని దీనికి బదులుగా ఖమ్మంలో ప్రభుత్వ స్థలాన్ని రైల్వే స్టేషన్ విస్తరణ పనులకు కేటాయించడం జరిగిందని కాబట్టి న్యూ గొల్లగూడెం రోడ్డు విస్తరణ పనులకు క్లియరెన్స్ వెంటనే ఇప్పించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు. కొత్తగూడెం నడి బొడ్డున రాజీవ్ పార్కు, ఎన్జీవోస్ కాలనీకి అడ్డంకిగా ఉన్నటువంటి రైల్వే ట్రాక్ మీద గత అనేక సంవత్సరాలుగా ఉన్న రహదారిని తిరిగి పునరుద్ధరణ చేపించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను సావధానంగా స్వీకరించిన జిఎం స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ జిఎం దిశా కమిటీ సభ్యులు ఆనందరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీకాంత్, ఎం.రామకృష్ణ మరియు కొత్తగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ కంభంపాటి రవి, జాయింట్ సెక్రెటరీ పల్లపోతు సాయిబాబా, సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణయ్య, సెక్రెటరీ టు జిఎం మల్లాది శ్రీనివాస్, సీనియర్ డిసిఎం సిఫాలి, మరియు ఏరియా ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ మేనేజర్ విశ్వనాథ్, తదితర రైల్వే అధికారులు, పోలీసు అధికారులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 56 వ రక్షణ పక్షోత్సవాలు -2025





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** ఈనెల 8 నుండి 20 వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, వర్క్ షాప్‌లలో నిర్వహించే 56వ రక్షణ పక్షోత్సవాలు -2025లో భాగంగా శుక్రవారం సింగరేణి కార్పొరేట్ పరిధిలోని మెయిన్ వర్క్ షాప్‌లో 56వ రక్షణ పక్షోత్సవాలు -2025 నిర్వహించారు.రక్షణ పక్షోత్సవాలు సంధర్భముగా విచ్చేసిన కన్వీనర్ జిఎం (ఈ అండ్ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం,తనిఖీ బృందం వారిని జిఎం (ఈ అండ్ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదరరావు ఆహ్వానించారు. తోలుత ముందుగా అందరూ కన్వీనర్ జిఎం(ఈఅండ్ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం రక్షణ పతాకాన్ని ఆవిష్కరించి మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులందరించే అందరిచే రక్షణ ప్రతిజ్ఞను చేపించారు. కన్వీనర్ జిఎం(ఈ అండ్ఎం) ట్రాన్స్పోర్ట్ ఎం.రామనాధం, జిఎం(ఈ అండ్ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఇతర తనిఖీ సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ వ్యాప్తముగా ప్రతి ఏడాది రక్షణ వారోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ రక్షణ చర్యలలో ప్రతీ ఒక్క ఉద్యోగి పాల్గొనాలని, పాల్గొనటమే కాకుండా పని ప్రదేశాలలో అదే విధంగా ప్రతిరోజూ మన జీవితంలో కూడా రక్షణ చర్యలను పాటించాలని తెలిపారు. పని ప్రదేశాలలో వ్యక్తిగత రక్షణ చర్యలను పాటిస్తూ మన తోటి ఉద్యోగులు కూడా రక్షణ చర్యలను పాటించేలా చూడాలని, ప్రతి ఉద్యోగి ఎస్ఎంపి (సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్), ఎస్ఓపి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకొని ప్రమాదాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాదాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చని తెలిపారు.నా భద్రతే నా కుటుంబ భద్రత అనే ఆలోచనతో పని ప్రదేశాలలోనే కాకుండా నిత్య జీవితంలో కూడా భద్రతా చర్యలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ లేదా సీట్ బెల్ట్ లను దరించి ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతలను సాదిస్తూ కంపనీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని కోరారు. అనంతరం మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు రహదారి భద్రత, పని ప్రదేశాలలో తీసుకొనవలసిన రక్షణ చర్యలపై నాటకాన్ని ప్రదర్శించారు. ప్రతీ ఒక్క ఉద్యోగికి సిపిఆర్ (కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) పై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ భద్రతా పక్షోత్సవాలలో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రేశస్టేటింగ్) ఎలా చేయాలని వివరించారు. అనంతరం రక్షణ తనిఖీ బృందం మెయిన్ వర్క్ షాప్‌లోని పని ప్రదేశాలలో తీసుకునే రక్షణ చర్యలు, కార్పొరేట్ పరిధిలోని సబ్ స్టేషన్, కాలనీలలోని ఎలెక్ట్రిక్ లైటింగ్ లను ప్రత్యక్షముగా తనిఖీ చేశారు.జిఎం (ఈఅండ్ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిజిఎం (ఈ అండ్ఎం) మెయిన్ వర్క్ షాప్ ఎం.రాజశేఖర్, తనిఖీ బృందం ఎస్ఈ (ఈఅండ్ఎం ) 132 కేవి సబ్ స్టేషన్ కే.వేలాద్రి, ఎస్ఈ (ఈ అండ్ ఎం) సిహెచ్‌పి ఇల్లందు జి.దామోదర్, పివికే-5 ఇంక్లయిన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ పరశురాం, ఫోర్మెన్ కే.సుధాకర్, ఫోర్మెన్ ఆర్ఆర్‌టి జి.నాగసాయి సందీప్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఎస్ఈ (ఈ అండ్ఎం) ఏవి.రావు, డివై.ఎస్ఈ(ఈ అండ్ఎం) నరేష్ బాబు, జేటిఓ కే.మదన్ గోపాల్, ఇతర ఇంజనీర్లు, యూనియన్ నాయకులు, మెయిన్ వర్క్ షాప్ ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, అప్రెంటిస్ విధ్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపించండి

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు. సూరారం, వెంగన్నపాలెం, గుండెపుడి, అనంతారం, గాంధీనగర్ గ్రామపంచాయతీల్లో ఎ ం ్య టి ం చి కాంగ్రెస్,మిత్రపక్ష పార్టీలు బలపరచిన సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులను గెలిపించాలని ఓటర్లను కోరారు.సూరారం గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానానికి పోటీ పడుతున్న చింత జగన్నాథం కత్తెర గుర్తు,వెంగన్నపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి పోటీపడుతున్న ఎదలపల్లి శశికళ బ్యాట్ గుర్తు,గుండెపుడి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఎన్నికల బరిలో నిలిచిన భూక్యా అరుణ ఉంగరం గుర్తు,అనంతారం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి పోటీపడుతున్న కొరస రమేష్ కత్తెర గుర్తు, గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఎన్నికల బరిలో నిలిచిన మాలోత్ మంగీలాల్ బ్యాట్ గుర్తుపై ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ ఆధిక్యంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,భద్రాద్రి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు,జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు),మండల కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు,ధరావత్ రాంబాబు,ఉసికెల నరసింహారావు,ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు,మోదుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు మూడు జాతీయ పురస్కారాలు

## -పురస్కారాలు అందుకున్న పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య.

## -సర్వత్రా అభినందనల వెల్లువ














**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కు మూడు జాతీయ పురస్కారాలు లభించాయి. హైదరాబాద్ హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ శుక్రవారం నిర్వహించిన ఆరవ జాతీయ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రిసోర్సెస్ టెక్ ఎక్స్పో -2025 పురస్కారాల ప్రధానోత్సవాల కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం, ట్రయిల్ బ్లేజర్ పురస్కారం, పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు బెస్ట్ ఎడ్యుకేషన్ నిస్ట్ పురస్కారం లభించాయి.ప్రముఖ బాలీవుడ్ నటుడు , వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆశిష్ విద్యార్థి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మూడు జాతీయ పురస్కారాలను అందుకున్నారు. 13 ఏళ్లుగా పాఠశాల విద్యార్థులను ఆటపాటలతో , సృజనాత్మకతతో తీర్చిదిద్దుతున్నందుకు గాను , పాఠశాలలో విద్యార్థులకు పలు విద్యా వనరులతో విద్యా బోధన అందిస్తున్నందుకు గాను, చిన్నారుల విద్య పట్ల అంకితభావంతో కృషి చేస్తున్నందుకు గాను ఈ జాతీయ పురస్కారాలు లభించాయి. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారంతోపాటు , కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య కు ఉత్తమ విద్యాసంస్థ నిర్వాకునిగా పురస్కారం అందుకున్నందుకు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రులు, పలు విద్యాసంస్థల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

# వృద్ధులను ఆదుకుందాం సేవలందిద్దాం

**-మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత**





**వైరా సూర్య ఆర్సి ః**

వైరా మండలం గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహం నందు మేడిది సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంప తుల చొరవతో ఆశ్రమల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవాలని వారికి సేవలు అందించాలని వృద్ధులను పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు. వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన కొన్ని సందర్భాల్లో ఉండటం కనిపిస్తుందని ఆమె తెలిపారు ఆశ్రమనిర్వాహకులు ఎంతో బాధ్యతతో అంకితభావంతో వృద్ధులను ఆదుకుంటున్నారని వారి కావలసిన వైద్య సేవలను కూడా అందిస్తూ పౌష్టికమైన ఆహారం అందిస్తున్నారని వారి వ్యక్తిగతంగావారికి మానసికంగా కూడా సేవలందిస్తూ వారిని ఆదుకోవాలని చలికాలంలో వారిని ప్రత్యేక శ్రద్ధతో చూడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు వారి కట్టుబట్ట విషయంలో కూడా శ్రద్ధ వహించాలనిఈ సందర్భంగా సునీత తెలిపారు. మేడిది సుబ్బయ్య ట్రస్టు నిర్వాహకులు వారి కుమారుడు మేడిది వెంకటేశ్వరరావు వారి జ్ఞాపకార్థం అనేక సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం అందిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు వసతి గృహంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి సేవా కార్యక్రమాన్ని ఆమె తెలిపారు అనంతరం ఆశ్రమ నిర్వాహకులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ రంగా సత్యనారాయణ నాని కృష్ణ ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహ విద్యార్థి హత్య కేసులో బాధిత కుటుంబానికి

## రెగ్యులర్ ఉద్యోగం, రూ.5 లక్షల సహాయం

## సిఫార్సు చేసిన మానవ హక్కుల కమిషన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ మానవ హక్కుల కమిషన్ డిసెంబర్ 5, న 4543/2021 లో ఇచ్చిన కీలక ఆదేశంలో, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ గౌరవ ఛైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ నాయకత్వంలో, ఖమ్మం గిరిజన సంక్షేమ వసతి గృహంలో చోటుచేసుకున్న 10 సంవత్సరాల దేవత్ జోసెఫ్ మరణం ప్రభుత్వ వసతి గృహ అధికారులు పర్యవేక్షణ బాధ్యత ఉన్న గిరిజన సంక్షేమ విభాగం అధికారుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల జరిగి నదని నిర్ధారించింది.మృతి చెందిన బాలుడి తల్లిచెవిటి, మూగదనం కలిగి ఉండి, అప్పుడప్పుడే జీతం అందుకునే స్థితిలో, తన కుమార్తెతో పాటు వృద్ధ అత్తను పోషించాల్సిన బాధ్యతను ఒంటరిగా నిర్వహిస్తున్న నేపథ్యంలోఆమెకు ప్రభుత్వం అవసరమైన నిబంధనలను సడలించి లాస్ట్ గ్రేడ్ కేటగిరీలో రెగ్యులర్ ఉద్యోగం ఇవ్వాలని, అలాగే రూ.5, 00,000 పరిహారం మంజూరు చేయాలని, ఇది మానవతా దృక్పథంతో, గౌరవం , కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సులను ఆరు నెలలలోగా అమలు చేసి, అమలు నివేదికను కమిషన్‌కు సమర్పించాల్సి ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులకు హర్షం వ్యక్తం చేసినఃకట్ల రంగారావు



**వైరా సూర్య ఆర్సి ః**

స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం పట్ల హర్షం. టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు వైరా. తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత ఎన్నికల్లో మైనార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం పట్ల పిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఒక ప్రకటన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తద్వారా వారి జీవన స్థాయి ప్రమాణాలను పెంచడంతో ముందుందని దీనివల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ పక్షాన నిలిచి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులను పెద్ద ఎత్తున గెలిపించారని గెలిచిన సర్పంచులకు మరియు వార్డ్ మెంబర్లకు వారు అభినందనలు తెలియజేశారు.

# నూతన సర్పంచ్‌కి ఘన సన్మానం



**వైరా సూర్య ఆర్సి ః-**

వైరా మండలం మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్ని కల్లో భాగంగా వైరా మండలం అష్టనగుర్తి గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత 126 ఓట్లమెజార్టీతో విజయం సాధించారు. బిఆర్ఎస్,కాంగ్రెస్,టిడిపి బలపరిచిన సిపిఐ (ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పై మెజార్టీతో గెలిచిన విషయం మనందరికీ తెలిసినదే.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సాయి బాబు ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ అనితకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిత్తారి నాగరాజు, గుమ్మ రోశయ్య,కొణిదల కోటేశ్వరరావు, వెంపటి నాగేశ్వరరావు, శ్రీరామనేని చక్రధర్ రావు కందుల ఓంకార్, ఏ రాధాకృష్ణ,కంచర్ల మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# చివరి రోజు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామం లో సిపిఎం,జనసేనా పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ చివరి రోజు గడప గడపకి ప్రచారం లో పాల్గొని తమ యొక్క విలువైన ఓటు ను కత్తెర గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా పాలన లా గ్రామ అభివృద్ధి కి బాటలు వేయాలని ఓటర్లను కోరిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా, వార్డ్ మెంబెర్ అభ్యర్థులు,పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారి,గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ సిపిఎం నాయకులు, జనసేన నాయకులు, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, భద్ర చారీ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 12 డిసెంబర్ 2025

# మధిరలో కాంగ్రెస్ ఆధిపత్యం..

## -27 సర్పంచులకుగాను 19 సర్పంచ్ లు హస్తం ఖాతాలో

## -06 సీట్లతో సరిపెట్టుకున్న బీఆర్ఎస్.... 01 స్థానం కైవాసం చేసుకున్న సిపిఎం

## - స్థానం దక్కించుకోలేని బిజెపి, సిపిఐ లు


రామచంద్రపురం సర్పంచ్ మేదరమెట్ల లీల కాంగ్రెస్ పార్టీ


సైదిల్లీపురం సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ నెల్లూరి ధనలక్ష్మి


సిద్దినేని గూడెం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ వేల్పుల వెంకట రావు


కృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ భూక్య నాగేశ్వరావు


వెంకటాపురం ఇండిపెండెంట్ సర్పంచ్ పరుచూరి హరినాథ్


మహాదేవపురం గ్రామ సర్పంచ్‌గా వాసిరెడ్డి నాగేశ్వరరావు గారు ఘనవిజయం..


ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ గా శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అధినేత బట్ట అంజన్ బాబు (కాంగ్రెస్) ఘన విజయం


చిలుకూరు సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుక్కమళ్ళ సునీల్


నిదానపురం సర్పంచ్ వేంపటి రత్నకుమారి కాంగ్రెస్


మధిర మండలం కాజీపురంలో కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్ మద్దతుతో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఆయుషా కమల్ ఘనవిజయం

### మధిర మండలంలో గెలిచిన సర్పంచ్ ల వివరాలు

1. సోమా అనురాధ దేశనేని పాలెం (కాంగ్రెస్)
2. వెంకటాపురం పరుచూరి హరినాథ్ (కాంగ్రెస్)
3. బయ్యారం చిలక బత్తిని కళ్యాణ్ చక్రవర్తి (కాంగ్రెస్)
4. రామచంద్రాపురం మేదరమెట్ల లీల (కాంగ్రెస్)
5. తొండల గోపవరం కన్నా సాహెబ్ (కాంగ్రెస్)
6. కృష్ణాపురం భూక్యా నాగేశ్వరరావు (కాంగ్రెస్)7. నక్కల గరుబు సంపసాల రామకృష్ణ (కాంగ్రెస్)
8. మాటూరు పేట చిలివేరు పూర్ణమ్మ (కాంగ్రెస్)
9. మహదేవపురం వాసిరెడ్డి నాగేశ్వరావు (బిఆర్ఎస్)
10. అల్లీ నగరం ఆవుల కృష్ణకుమారి (టిడిపి)
11. ఇల్లూరు చేకూరి ఆదిలక్ష్మి (రేణుక వర్గం)
12. మల్లారం మందడపు లక్ష్మి (సిపిఎం)
13. కాజీ పురం షేక్ ఆయేషా కమల్ (కాంగ్రెస్) %దీూ
%14. చిలుకూరు కొంకిమళ్ళ సునీల్ (కాంగ్రెస్)
15. ఖమ్మం పాడు బట్ట అంజన బాబు (కాంగ్రెస్)
16. వంగవీడు సిద్ధిపోగు ప్రసాద్ (కాంగ్రెస్)
17. జాలిముడి శీలం కోటేశ్వరి (బిఆర్ఎస్)
18. రొంపి మల్ల బాజినేని మల్లేశ్వరి (బిఆర్ఎస్)
19. ఆత్కూర్ ఖమ్మం పాటి స్వాతి (బిఆర్ఎస్)
20. రాయపట్నం కంచం గోపి (బిఆర్ఎస్)
21. మాటూరు రాయబారపు పుల్లారావు (బిఆర్ఎస్)
22. నిదానపురం వెంపటి రత్నకుమారి (కాంగ్రెస్)
23. నాగవరపాడు భీమన బోయిన ఈశ్వరమ్మ (కాంగ్రెస్)
24. దెందుకూరు పగిడిపల్లి శ్రీనివాసరావు (కాంగ్రెస్)
25. సిరిపురం దుంపా పద్మ (కాంగ్రెస్)
26. సైదిలిపురం ఇనానమాస్ కాంగ్రెస్ అభ్యర్థి నెల్లూరి ధనలక్ష్మి
27. సిద్దినేనిగూడెం ఈనాన్ మాస్ కాంగ్రెస్ అభ్యర్థి వేల్పుల వెంకటరావమ్మ

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో మధిర మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీదే పైచేయి అయింది. జరిగిన పంచాయతీ పోరులో 27 పంచాయతీలకు 19 పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరేశారు.ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థుల్లో 06మంది సర్పంచులుగా గెలుపొందగా సిపిఎం నుండి ఒక అభ్యర్థి గెలుపొందారు.ఇక బీజేపీ ప్రభావం ఎక్కడ కనిపించలేదు.పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితమే అయినా.. క్షేత్రస్థాయిలో పార్టీల మధ్య సార్వత్రిక ఎన్నికలను మించి పోటీ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పక్షాన వర్గాలుగా సమీకరణ జరిగి.. పోరు రసవత్తరంగా మారింది. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో అభ్యర్థుల ఎంపిక నుంచి నాయకుల మధ్య సయోధ్య కుదర్చడం దాకా నియోజకవర్గ పార్టీ పెద్దలు చూసుకున్నారు. వారి ప్రయత్నం ఫలితాల్లో ప్రతిఫలించింది. మధిర మండలంలో కాంగ్రెస్ ఆధిక్యత సాధించినా.. అన్ని చోట్లా ఆ పార్టీకి పోటీ ఇచ్చింది మాత్రం బీఆర్ఎస్సే. క్షేత్రస్థాయిలో అధికార పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీగా తన హోదాను నిలబెట్టుకుంది.




రొంపి మల్ల టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాజినేని మల్లేశ్వరి


ఇల్లూరు కాంగ్రెస్ పార్టీ( రేణుక వర్గం ) సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి


అల్లి నగరం సర్పంచ్ గా గెలుపొందిన ఆవుల కృష్ణకుమారి


మాటూరు పేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సిలివేరు పూర్ణమ్మ


దెందుకూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్


ఆత్కూరు లో బిఆర్ఎస్ అభ్యర్థి ఖమ్మంపాటి స్వాతి సర్పంచిగా ఘన విజయం


%సిరిపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దుంప పద్మావతి ఘన విజయం


జాలిముడి సర్పంచ్ శీలం కోటేశ్వరి BRS party


రాయపట్నంలో బిఆర్ఎస్ అభ్యర్థి కంచం గోపి సర్పంచిగా విజయం


ఆత్కూరులో బిఆర్ఎస్ అభ్యర్థి ఖమ్మంపాటి స్వాతి సర్పంచిగా ఘన విజయం


మాటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా 73 ఓట్ల మెజారిటీతో టిఆర్ఎస్ అభ్యర్థి రాయబారపు పుల్లారావు గెలుపు..


దేశినేనిపాలెంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన సోమా అనురాధ.


తొండల గోపవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కన్నా సాహెబ్ గెలుపు


మల్లారంలో సిపిఎం పార్టీ అభ్యర్థి మందడపులక్ష్మి ఘన విజయం.


నక్కలగరువు (బుచ్చిరెడ్డిపాలెం) గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపసాల రామకృష్ణ 54 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు

# సంపాదించుకోటానికి రాలే...

**-సేవ చేయటానికి వచ్చాం....**

**-ప్రజల ప్రోత్బలంతోనే ఎన్నికల్లో పోటీ...**

**-అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదు...**

**-ఆశయంతో వచ్చా... ఆశీర్వదించండి....**

**-స్వతంత్ర అభ్యర్థి కీసర నిర్మల మోహన్ రెడ్డి**

**కల్లూరు, డిసెంబర్ 12 (సూర్య న్యూస్) :**
గ్రామ ప్రజల ప్రోద్బలంతోనే స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి పోటీ చేయడం జరిగిందని కీసర నిర్మల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వారి నివాస గృహంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో వచ్చానని సంపాదించుకోవడం రాలేదని ప్రజలకు సేవ చేయటం నాకు ముఖ్యమని అన్నారు. గ్రామ సర్పంచ్ గా ఎన్నిక అయిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. ఆశయంతో వచ్చానని ఆశీర్వదించండి అని గ్రామ ప్రజలను కోరారు. స్వతంత్ర అభ్యర్థిగా కత్తెర గుర్తుతో మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కీసర నిర్మల మోహన్ రెడ్డి కోరారు. రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో ఉంటుందని ఆశా బావం వ్యక్తం చేశారు.
గ్రామ ప్రజల అందరి ఆశీస్సులతో ఘనవిజయం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తపరిచారు. మీరు మంచి మనసుతో చేసిన పనులను ఓటు రూపంలో మీ రుణము తీర్చుకోవాలని పోటీ చేయాలని గ్రామ ప్రజల ఒత్తిడితో అభివృద్ధి లక్ష్యంగా గ్రామ ప్రజల క్షేమం కోసమే సర్పంచ్ బరిలో ఉన్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు కీసర మోహన్ రెడ్డి అన్నారు. 1983నుండి టిడిపి పార్టీ అభిమానిగా ఉన్నానని, 2014 సంవత్సరములో నా సతీమణి నిర్మల వైయస్సార్సీపి నుండి ఎంపీటీసీగా పోటీ చేసిన నాటి నుండి రాజకీయాలలో ఉంటూ ప్రజల వెన్నంటే ఉండి పనిచేశామని అన్నారు. మీరు ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాలలోకి తీసుకొచ్చానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారని తెలిపారు. వారు సూచనలు ఆదేశాలతో సత్తుపల్లి శాసనసభ్యులుగా పోటీ చేసిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం విశేషమైన కృషి చేశానని అన్నారు. గ్రామములో ప్రజల సంపూర్ణ మద్దతు మాకే ఉందని, ఏ సర్వేలో చూసిన నా గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రజలంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల క్షేమం కోరే వ్యక్తి ,అభివృద్ధి కోసం పాటుపడే



వ్యక్తి మీరేనని ఏ నోట విన్న గ్రామములో వినపడుతుందని అన్నారు. స్వతగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండటంతో పాటు ప్రజల పక్షపాతి, విద్యావేత్త కావడం వల్ల ప్రజల అభిమానం పొందానని అన్నారు. గ్రామంలో ప్రభుత్వము ఇచ్చే సంక్షేమ పథకాలు, అభివృద్ధి మా గెలుపుకు దోహదపడతాయని తెలిపారు. రెండు సంవత్సరాలుగా శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో గ్రామంలో ఎంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రజల యొక్క వ్యక్తిగత అభిమానంతో పాటు నేను చేసిన పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు తోడైతే గెలుపు సునయాసనముగా ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలు ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజ్ఞత తో ఆలోచించి గ్రామ అభివృద్ధి కోసం స్వతంత్ర అభ్యర్థి అయిన కీసరి నిర్మల మోహన్ రెడ్డి ఎన్నికల గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

# ఆదరించండి... అభివృద్ధి చేస్తా..

**-ప్రజా సేవ కోసమే పోటీ...**

**-అవకాశం ఇస్తే సేవ చేసుకుంటా..!**


**-బిఆర్ఎస్ అభ్యర్థి ఖమ్మంపాటి లక్ష్మి వెంకటేశ్వర్లు**





**కల్లూరు డిసెంబర్12(సూర్య న్యూస్)**
ప్రజా సేవకే పంచాయతీ ఎన్నికల్లో పోటీచేస్తున్నానని, గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే గ్రామానికి సేవచేసుకుంటానని వెన్నవల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఖమ్మం పాటి లక్ష్మీ వెంకటేశ్వర్లు అన్నారు. తన భర్త చిన్నప్పటి నుంచి గ్రామంలో ఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేసి తన పరిధిలోని సాధ్యమైనంతవరకు పరిష్కరించే దిశగా పనిచేశారని ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. మాకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తేగ్రామానికి మరింత సేవ చేసుకుంటానని తెలిపారు. గురువారం రాత్రి బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఉప్పు సుబ్బారావుతో కలిసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్తకు ఓటు హక్కు వచ్చిన దగ్గరుండి అనేకమంది నాయకులతో కలిసి పని చేశారని వారు ఇచ్చిన అనుభవంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. సర్పంచిగా గెలిస్తే ప్రధానంగా మర్లపాడు వెన్నవెల్లి గ్రామాలను కలిపే రోడ్డు నిర్మిస్తానని, విద్యార్థులకు ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా లైబ్రరీ నిర్మాణం, కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ వ్యవస్థ కోసం కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా త్రాగునీరు సమస్య లేకుండా చేస్తానని అన్నారు. ప్రజలతో ప్రజా సమస్యలపై పనిచేయాలన్నది నాచిరకాల వాంఛని, ప్రజల సహకరిస్తే అందుకు అనుగుణంగా పనిచేస్తానని అన్నారు. ఎన్నికల్లో నాకు కేటాయించిన గుర్తు ఉంగరం. మీ అమూల్యమైన ఓటు ముద్ర ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని, అలాగే 8 మంది వార్డు సభ్యులను కూడా వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

# చల్లా పుల్లమ్మ కుపలువురి నివాళులు!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కోమ్మి నేపల్లి గ్రామ కామేపల్లి మండలం బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య గారి తల్లి గారైన చల్లా పుల్లమ్మ గారు గారుమరణించగా, వారి పార్థివ దేహానికి లిరా రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారుర్రష్ట అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గారుడీసీసీబీ డైరెక్ట్ రు మేకల మల్లిబాబు యాదవ్.కొండయిగూడంపి ఏ సి ఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు. మద్దినేని రమేష్. బానోతు నరసింహ నాయక్ ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు కోరం గారి అభిమానులు పాల్గొనడం జరిగినది.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

**-గెలిపించండి అభివృద్ధి చూపిస్తా...**

**-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ నాగరాజు**

**కల్లూరు, డిసెంబర్ 12 (సూర్య న్యూస్) :**
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని,గోకవరం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాని అభివృద్ధి చేస్తానని గుగులోతు నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాఘుమై దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాలు ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. కల్లూరు మండలం గోకవరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని కత్తెర గుర్తు పై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రజలందరికీ ఇందిరమ్మ గృహాలను, సిసి రోడ్లు మిగిలిన పనులు అన్నిటిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తనవంతుగా బాధ్యతగా శక్తివంచన లేకుండా ఎటువంటి వర్గాలకు తావివ్వకుండా పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింట ప్రచారం చేపట్టారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మన






పార్టీ అధికారంలో ఉంది గనుక అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ముగ్గురు మంత్రుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకొని రావడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ నెల 17న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా, నాతోపాటు ఎనిమిది మంది వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు కాస్య, మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి రామారావు, మాజీ ఉపసర్పంచ్ మారుతి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు గుగులోతు మాధవి,మాయరి నాగేంద్రమ్మ, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు గుగులోతు సురేంద్రనాయక్ లు పాల్గొన్నారు.

# విద్యుత్‌కు అంతరాయం

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 12 :**
మండల పరిధి పెద్ద కోరుకొండి విద్యుత్ సబ్స్టేషన్ నందు మరమ్మతులు కారణంగా 11 కెవి లైన్లు క్రింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు చేపట్టారు అందు నిమిత్తం పెద్దకోరుకొండి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల పెద్దకోరుకొండి చెన్నూరు పోచారం లింగాల వెన్నవల్లి చిన్న కోరుకొండి మర్లపాడు తెలగవరం తాళ్లూరు వెంకటాపురం యర్రబోయినపల్లి గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ ను నిలిపివేయడం జరుగుతుందని దానికి గాను పెద్దకోరుకొండి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోగల గ్రామాల వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించగలరని విద్యుత్ శాఖ అధికారి కోరారు.

# మర్లపాడు గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిమ్మిరాల సురేష్...**




**కల్లూరు డిసెంబర్12(సూర్య న్యూస్):**
మర్లపాడు గ్రామపంచాయతీ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేశానని ప్రజల ఆదరణ అండదండలతోనే ప్రచారంలో జోరు అందుకున్నామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిమ్మి రాల సురేష్ అన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలోని తన స్వగృహ నందు ప్రచార జోరును భారీ జనసంద్రంతో కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ అండదండలతో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశీస్సులతో మర్లపాడు సర్పంచి అభ్యర్థిగా ప్రజాదరణతో పోటీలో నిలబడాలని ఉద్దేశంతోనే ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజల కష్టాలు ఎరిగిన వాడినని ప్రజలతో మమేకమై అభివృద్ధికి బాటలు వేసి ప్రజల మనోభావాలకు దగ్గరగా అభివృద్ధిని చేపడతానని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి ఎమ్మెల్యే చేస్తున్న సేవలు అభివృద్ధి పథకాలు కోట్ల రూపాయల అభివృద్ధితో మర్లపాడు గ్రామపంచాయతీ అభివృద్ధి చేస్తానని మర్లపాడు గ్రామపంచాయతీ ప్రజలు ఆదరణ అభిమానం తోనే ముందడుగు వేస్తూ ప్రచార జోరు కొనసాగుతుందని అన్నారు, తన ప్యానల్ అభ్యర్థులను అధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని, ఈనెల 17న జరిగే స్థానిక సంగ్రామంలో ప్రజలు ఆశీర్వదిస్తారని అన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు

**-అత్యధిక పంచాయతీలు కాంగ్రెస్ వే**

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వల్లే మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రివర్గ సభ్యుల సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందని, ఆ ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పల్లెల్లో ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కడుతున్నారని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు,వార్డ్ మెంబర్ లకు అభినందనలు తెలిపారు. గెలిచిన సర్పంచ్ లు ప్రజాపాలనను ప్రజలకు ఇంకా చేరువ చేస్తూ పార్టీ అభివృద్ధి కి తోడ్పడాలని, మిగిలి ఉన్న రెండు దశల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలవబోతున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికునివలె పని చేయాలని కోరారు.

# సమస్యాత్మక గ్రామలలో ప్రజలకు అవగాహన: ఏసీపీ కల్లూరు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వి.ఎం.బంజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మాలకుంట, రామచంద్రరావు బంజారా, యెరుగట్ల సమస్యాత్మక గ్రామాలలో స్థానికులకు ఎన్నికల నిబంధనలు, శాంతిభద్రతల నిర్వహణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ముందస్తు బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.

స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియేగం చేసుకునేలా పోలీస్ శాఖ చేస్తున్న పటిష్టమైన చర్యలకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఘర్షణ వాతావరణం పూర్తిగా నిర్మూలించేలా సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

**: ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
శాంతియుతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ కారేపల్లి మండలం దుబ్బాతండా, మధారం గ్రామాలలో రాజకీయ నాయకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని ఏసీపీ అన్నారు.గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు.అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగాకొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు.



# గొల్లపుడి నరసింహారావుకి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు..



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం గోపాలపురం బిఆంఎస్ నాయకులు గొల్లపుడి రాంప్రసాద్ తండ్రి గొల్లపుడి నరసింహారావు శుక్రవారం అనారోగ్యంతో పరమపదించారు. వారి మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ కూరాకుల వలరాజు, నాయకులు గొల్లపూడి హరికృష్ణ,వంకుడోతు సురేష్,మోరంపూడి సాయి,అశోక్,మోహన్ తదితరులు...

# ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ బలపరచిన అభ్యర్థి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని లింగగుడెం పంచాయతీ సిపిఐ బలపరచిన అభ్యర్థి వట్టం నాగమణి అన్నారు. సిపిఐ బలపరిచిన అభ్యర్థి వట్టం నాగమణి ప్రచారంలో దూసుకుపోతున్నారు. లింగగుడెం పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరిగి ప్రచారంలో సర్పంచ్ గా గెలిపించి గ్రామ పంచాయతీ సేవ చేసే భాగ్యం కలించాలని ప్రజలను కోరారు. సిసి రోడ్లు, డ్రైనేజి లు , మంచినీటి సదుపాయం వంటి అభివృద్ధి పనులుచేస్తామని సమస్యలు పరిస్కరిస్తామని, గ్రామంలోని పారిశుద్యం నిర్మూలించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో నిజాయితీకి, నిబద్దతకు, అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వట్టం నాగమణి కోరారు.ప్రచారం లో సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, కారం రాములు, మధు పాల్గొన్నారు.

# టీజీ హజ్ కమిటీ చైర్మెన్ కుస్రో పాషా సేవలు ప్రశంసనీయం..

**-వరంగల్ జిల్లా ఖాజీపేట లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన ఆర్.పి.వి. సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మెన్ సయ్యద్ గులాం అబ్జల్ బియబానీ కుస్రో పాషా సేవలు ప్రశంసనీయం అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా ఖాజీపేటలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన ముస్లిం సమాజానికి అందిస్తున్న సేవలు హర్షణీయమని ఆయన అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మక్కా యాత్ర హజ్, ఉమ్రా యాత్రలో మరిన్ని సధుపాయలు కల్పించి, సేవలను విస్తృత పరచాలని కోరారు. రాజ్యాంగ పరిక్షణ వేదిక ఖమ్మం రూరల్ అధ్యక్షులు గౌస్ పాషా.. సయ్యద్ బిక్కన్. మదార్ అల్లాబక్షు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నజీరుద్దీన్...సుభాని.తదితరులు పాల్గొన్నారు.

# 14న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

-తప్పుడు ప్రచారాలు, అక్రమ వసూళ్లపై అడ్-హాక్ కమిటీ హెచ్చరిక

-మామిడి సోమయ్యకు సంఘంతో సంబంధం లేదనడం అవివేకం.

- జర్నలిస్టుల హక్కులు-సంఘ బలోపేతంపై కీలక నిర్ణయాలు





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభ ఈ నెల 14న జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ టి.ఎస్. చక్రవర్తి, కో-కన్వీనర్లు అర్వపల్లి నగేష్, నానబాల రామకృష్ణ, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్ లు తెలిపారు. ఈ మహాసభను ఫెడరేషన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా, వారికి సంఘంతో సంబంధం లేదని ప్రచారం చేయడం అవివేకమని వారు స్పష్టం చేశారు. జిల్లా మహాసభల పేరుతో కొందరు వ్యక్తులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం లభించిందని, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో జరిగే ఏ వసూళ్లనైనా కఠినంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు హెచ్చరించారు. రాష్ట్ర, జిల్లా కమిటీల కాలపరిమితి ముగిసినా పదవుల్లో కొనసాగుతూ తప్పుడు ప్రకటనలు చేస్తున్న వారిని జర్నలిస్టులు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభలో జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్, అక్రిడేషన్ కార్డులు, మహిళా జర్నలిస్టుల పరిరక్షణ- హక్కులు వంటి ముఖ్య అంశాలపై చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టి.డబ్ల్యు.జే.ఎఫ్ నాయకులు వంగా పుంగమ గౌడ్, కప్పల మధు, అమరబోయిన ఉపేందర్, కందరబోయిన కృష్ణ, కాసోజు శ్రీధర్, షకీల్, నజీర్, స్వర్ణ, అఖిల్, ప్రణయ్, హేమంత్, కాశి, శశి, శివకుమార్, అర్జున్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు భారీ ఊరేగింపు



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ డిసెంబర్ 12 :

మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవ జాతర తిరుణాల మహోత్సవం సందర్భంగా ఈరోజు అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుపు కున్నారు శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అమ్మవారి దేవాలయం నుండి ప్రధాన రహదారి నుండి నేల తాళాలతో బయలు దేరి అమ్మవారిని ఊరేగింపు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అర్చకులు ఆలయ నిర్వాహకులు మేడ్చెర్ల నాగమల్లేశ్వరరావు మాణిక్యం దంపతులు తదితరులు పాల్గొన్నారు

# వైరా మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం

- మధు విద్యాలయంలో బాల్యవివాహాలపై అవగాహన

-ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్




వైరా రూరల్ (సూర్య న్యూస్):-

వైరా మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మధు జూనియర్ కళాశాల నందు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని నిన్న కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి బాలికల యొక్క విద్య ఆరోగ్యం మరియు జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు



తల్లిదండ్రులు ఆలోచించ చాలన్నారు బాల్య వివాహం చేయడం వల్ల నూరు శాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారులు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, మధు కళాశాల సెక్రటరీ మల్లంపాటి వీరభద్రరావు కరస్పాండెంట్ రంజిత్ ప్రిన్సిపాల్ రాంబాబు, చారి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే గ్రామ అభివృద్ధి

## -అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

రామన్నపాలెం సర్పంచ్ గా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జుంజునూరి కృష్ణకుమారి అన్నారు టిఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు శుక్రవారం రామన్నపాలెం గ్రామంలో నాయకులు వార్డు సభ్యులతో కలిసి జుంజునూరి కృష్ణకుమారి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓటును వేయాలని అభ్యర్థించారు. విజయాన్ని కాంక్షిస్తూ వారి యొక్క ఉంగరం గుర్తుపై ఓటు వేసే ఆఖండా మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల శంకర్ రెడ్డి, బీసీ జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ నూనె హరిబాబు యాదవ్, మాజీ సర్పంచ్ కుక్కపల్లి సత్యనారాయణ (బ్రదర్స్), వెలగపూడి వాసుదేవరావు, ఆళ్ల వెంకటరెడ్డి, వెలగపూడి శ్రీనివాసరావు, రావి శ్రీనివాసరావు, అరవపల్లి సత్యనారాయణ, పులగం ప్రభాకర్ రెడ్డి, బెల్లం లక్ష్మీనారాయణ, రాంకూర్ కాంతారావు, జుంజునూరి ప్రభాకర్, పరిమి వీరయ్య, బండారి మహేశ్వరరావు, ధర్మరాజుల కృష్ణ, పదిలం సాయిబాబు, బెల్లం చిన్న కోటయ్య, బండి ఆంజనేయులు, బండి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పరిమిలక్ష్మి, పరిమి బుర్రయ్య, కావూరి సతీష్, బల్లం మాధవరావు వార్డు మెంబర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

## సంక్షేమ పథకాలు - డాక్టర్ మట్ట



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కాంగ్రెస్ వ్యక్తులను గెలిపించుకుంటే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అని రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలంలో గురువారం పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈనెల 17వ తేదీన జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం పాత కారాయి గూడెం, కొత్త కారాయి గూడెం గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించి వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కర్రి సత్యనారాయణ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని డాక్టర్ దయానంద్ పిలుపునిచ్చారు.

# అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

- ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు సహకరించాలి

- ఏసిపి వసుంధర యాదవ్.



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

ఎన్నికల సమయంలో గొడవలు అల్లర్లు సృష్టించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి వసుంధర యాదవ్ హెచ్చరించారు. పెనుబల్లి మండలంలో సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించి సమావేశాలు నిర్వహించారు. సమస్యాత్మక గ్రామం ఏరుగట్ల గ్రామంలో గ్రామస్తులతో ఏసిపి కల్లూరు వసుంధర యాదవ్ ఐపీఎస్, సీఐ సత్తుపల్లి రూరల్ ముత్తి లింగయ్య, ఎస్ ఐ కే. వెంకటేష్ ప్రజలతో సమావేశం నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సక్రమంగా నిర్వహించాలని అందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా గొడవలు, అల్లర్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఒకవేళ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.